www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 8 అక్టోబర్ 2024

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి

ఆర్‌డిఒ దాసిరాజు

ప్రజాశక్తి - నరసాపురం

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు అధికారులను ఆదేశించారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయని ఆర్‌డిఒ తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఆర్‌డిఒ వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ దాసిరాజు

'మండలి' పోరుకు సన్నాహాలు

ఓటర్ల నమోదులో అధికార యంత్రాంగం

15 వరకూ కొత్త ఓట్ల నమోదుకు అవకాశం

నవంబర్ 6న తుది ఓటర్ల జాబితా

ప్రజాశక్తి - డెస్క్

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ గతేడాది డిసెంబర్‌లో రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఏలూరు, పశ్చిమగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలతోపాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలిసిన 11 మండలాలతోపాటు మొత్తం 116 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అర్హులైన ఉపాధ్యాయుల ఓటు నమోదుకు జులై 29 నుంచి ఫారం-19 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. సెప్టెంబర్ మూడో తేదీతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసినట్లు అధికారులు తెలిపారు. వచ్చిన దరఖాస్తుల జాబితాలను గత నెల 24న పోలింగ్ కేంద్రాలైన తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రదర్శించారు. గత నెలలో గడువు ముగిసేటప్పటికి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల నుంచి 14,388 దరఖాస్తులురాగా అందులో 13,677 దరఖాస్తులను అంగీకరించి 79 దరఖాస్తులను తిరస్కరించారు.

15 వరకూ కొత్తగా ఓట్ల నమోదు

గడువులోగా దరఖాస్తు చేసినా పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. ఈ నెల 15వ తేదీ వరకూ ఓటు నమోదుకు అవకాశం కల్పించారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిశీలన గత నెల 24 నుంచి మొదలైంది. ఈ నెల 30 వరకూ అన్నింటినీ పరిష్కరిస్తారు. అలాగే సప్లిమెంట్ జాబితాలు తయారు చేసి నవంబర్ 6న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. అనంతరం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఉపాధ్యాయుడిగా మూడేళ్లపాటు పని చేసిన వారికే ఓటరుగా అర్హత ఉంటుంది. జిల్లా బయటి నుంచి వచ్చి ఉద్యోగం చేసే వారికి ఓటు పొందే అవకాశం లేదు. జిల్లాలో నివాసం ఉండే ఉపాధ్యాయులకే ఓటు హక్కు అవకాశం ఉంది.

ఆసక్తిగా మారిన ఉప ఎన్నిక

పిడిఎఫ్ అభ్యర్థిగా బి.గోపీమూర్తి ఖరారు

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ఆసక్తిగా మారనుంది. ఎక్కువమంది టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఈసారి పోటీ ఎలా ఉంటుందోననే చర్చ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జోరుగా సాగుతోంది. ఇప్పటికే నాలుగు దఫాలు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. 2007 నుంచి 2009 వరకూ శేషారెడ్డి, రెండోసారి 2010 నుంచి 2015 వరకూ చైతన్యరాజు, మూడోసారి రాము సూర్యారావు, నాలుగోసారి 2021 మార్చి 17న జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సిగా షేక్ సాబ్జీ విజయం సాధించారు. ఆయన 2023 డిసెంబర్ 15న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆ ఎన్నికల్లో నియోజకవర్గంలో మొత్తం 17,467 మంది ఓటర్లుండగా 16,054 ఓట్లు పోలయ్యాయి. 11 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. షేక్ సాబ్జీకి 7,987 ఓట్లు రాగా, వైసిపితో పాటు పిఆర్‌టియు, ఇతర ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలోకి దిగిన సమీప ప్రత్యర్థి గంధం నారాయణరావుకు 6,453 ఓట్లు పోలయ్యాయి. దీంతో షేక్ సాబ్జీ 1,534 ఓట్ల మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో టిడిపి మద్దతు తెలిపిన చెరుకూరి సుభాష్ చంద్రబోసుకు 106 ఓట్లు, బిజెపి మద్దతుతో పోటీ చేసిన ఇళ్ల సత్యనారాయణకు 300 ఓట్లు పడ్డాయి. పిడిఎఫ్ తరపున ఎంఎల్‌సిలుగా గెలుపొందిన రాము సూర్యారావు, షేక్ సాబ్జీ పనితీరుపై ఉపాధ్యాయ వర్గాల్లో పూర్తి సంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థిగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి పేరు ఖరారైంది. ఆపై ఆయన ప్రచారం సైతం పశ్చిమగోదావరి జిల్లా నుంచి ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో కూడా పిడిఎఫ్ విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అంచనా వేస్తున్నారు.

వినతులను సమగ్రంగా పరిష్కరించాలి

కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

'మీకోసం' కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి వినతినీ క్షుణ్ణంగా పరిశీలించి సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగరాణి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కు మార్‌రెడ్డి, డిఆర్‌ఒ జె.ఉదయభాస్కరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు 146 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు, డిపిఒ, ఉపాధి పనులు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఉపాధి హామీ కింద దినసరి కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల స్వీకరణ అనంతరం శాఖలవారీగా అర్జీలు రీఓపెన్ అయిన కేసులపై క్షుణ్ణంగా సమీక్షించారు. డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, వయోవృద్ధుల అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్లాస్టిక్ కనికల పరిశ్రమను అనుమతించొద్దు

కలెక్టర్, విద్యుత్ శాఖాధికారులకు ఆకివీడు వాసుల వినతి

ప్రజాశక్తి - భీమవరం

ఆకివీడులో ప్లాస్టిక్ కనికల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ఎటువంటి అనుమతులూ ఇవ్వొద్దని ఆ గ్రామస్తులు కలెక్టర్, విద్యుత్ శాఖాధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన మీకోసం కార్యక్రమంలో కలెక్టర్, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బైరి ఆంజనేయులు, కళ్యాణి మాట్లాడుతూ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, కొల్లేరు ఐదో కాంటూరు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో మూతపడిన రైస్‌మిల్లులో కాలుష్యాన్ని వెదజల్లే ప్లాస్టిక్ పరిశ్రమ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రెండు నెలల క్రితం అధికారులకు ఫిర్యాదు చేయడంతో గోడౌన్‌గా వాడుకుంటానని చెప్పి పరిశ్రమ పెట్టేందుకు లోపల పనులన్నీ పూర్తి చేశారని, ఇప్పుడు గతంలో రైస్‌మిల్లు పేరుతో డిస్కనెక్షన్‌లో ఉన్న విద్యుత్ సర్వీసును పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విద్యుత్ కనెక్షన్‌కు అభ్యంతరం చెప్పిందని, వారి అనుమతి లేకుండా సర్వీసు పునరుద్ధరించబోమని అధికారులు హామీ ఇచ్చారని వారు చెప్పారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - ఆచంట

వల్లూరు గ్రామంలో గత సంవత్సరం పంట దెబ్బతిన్న రైతులు, కౌలురైతులకు పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని ఎపి కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, పంట నష్టం నమోదు కౌలురైతుల పేరున చేయాలని, గ్రామంలోని పంటకాలువ, మురుగు కాలువలను ఆధునికీకరించాలని డిమాండ్ చేస్తూ గ్రామంలోని రైతుసేవా కేంద్రం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం సీనియర్ నాయకులు సూర్యనారాయణరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామాంజనేయులు మాట్లాడుతూ గత సంవత్సరం సార్వా సీజన్‌లో గ్రామంలో 250 ఎకరాలకుగాను 120 మంది రైతులు నష్టపోయారన్నారు. వీరిలో కేవలం 30 మందికే పరిహారం ఇచ్చారని, మరో 90 మందికి ఇంతవరకూ పరిహారం ఇవ్వలేదని అన్నారు. దీనిపై రైతుసేవా కేంద్రం అధికారులను అడగ్గా పరిహారం మంజూరైన చైతన్యగోదావరి, యూనియన్ బ్యాంకు ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లు మారిపోయాయని చెబుతున్నారని, ఈ సమస్యతో సంవత్సరమైనా పరిహారం రైతులకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. తక్షణం కౌలురైతుల పేరున పంట నమోదు చేసి పరిహారం వెంటనే ఇవ్వాలని, కొడమంచిలి నుండి లక్ష్మీ పాలెం వరకు ఉన్న ప్రధాన డ్రెయిన్‌ను ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతా గోపాలన్, బొర్రా ధర్మారావు, బోళ్ల సుబ్బారావు, గుడాల శ్రీను, పిల్లి శ్రీరాములు, నాగేశ్వరరావు, రమేష్, మిద్దె సత్యనారాయణ, లోహిదాసు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నినదిస్తున్న రైతులు, నేతలు

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

పిడిఎఫ్ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి బి.గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

అక్రమ నిర్బంధం, అక్రమ కేసులు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి, పిడిఎఫ్ ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపీమూర్తి అన్నారు. సిపిఎస్ రద్దు కోరుతూ పోరాటంలో భాగంగా నమోదైన కేసులకు సంబంధించి విజయవాడ కోర్టుకు గోపీమూర్తితోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన యుపిఎఫ్ నేతలు, ఇతర ఉపాధ్యాయ సంఘాల నేతలు సోమవారం హాజరయ్యారు. 2022 ఏప్రిల్ నెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు సిపిఎస్ రద్దు కోరుతూ యుటిఎఫ్ పిలుపులో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి విజయవాడ వరకు మోటర్ సైకిల్ యాత్ర నిర్వహించామని గుర్తు చేశారు. అనంతరం 25న సిఎంఒ ముట్టడి పిలుపులో భాగంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద యుటిఎఫ్ నాయకులను అడ్డుకొని అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ఆ కేసులపై విజయవాడ మూడో మెట్రోపాలిటన్ కోర్టుకు యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శి జివి.రమణ, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్, పూర్వపు రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసన్, గణపవరం మండల శాఖ ప్రధాన కార్యదర్శి గుబ్బల భవానీ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శైలజ, సిపిఎస్ సబ్ కమిటీ సభ్యులు సిహెచ్‌జెఎన్.లక్ష్మి హాజరయ్యారని తెలిపారు. అరెస్టులు చేసి కేసులు పెట్టినంత మాత్రాన పోరాటం ఆగదని, ఒపిఎస్ పునరుద్ధరించే వరకూ వివిధ రూపాల్లో పోరాటం కొనసాగిస్తామని గోపీమూర్తి స్పష్టం చేశారు.

కోర్టుకు హాజరైన నేతలు

అంగన్వాడీ యాప్‌లన్నీ ఒక్కటిగా మార్చాలి

చిన్నారులకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి

ఐసిడిఎస్ పీడీకి అంగన్‌వాడీ నేతల వినతి

ఐసిడిఎస్ పీడీకి సమస్యలు వివరిస్తున్న నేతలు

ప్రజాశక్తి - భీమవరం

అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌లన్నీ కలిపి ఒక్కటిగా మార్చాలని, రికార్డు వర్క్ తగ్గించాలని, ఏడు నెలల నుండి ఆరేళ్లలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని కోరుతూ ఐసిడిఎస్ పీడీ సుజాతరాణికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వినతిపత్రం అందజేసింది. స్థానిక కలెక్టరేట్లో సోమవారం యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.కళ్యాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎమ్‌డి.హసీనాబేగం ఈ మేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు, లబ్ధిదారుల జాబితా నమోదుకు, పోషణా ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్‌లో నమోదు చేస్తున్నామని, గర్భిణులు, బాలింతలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా టిహెచ్ఆర్ అందిస్తున్నామని, మళ్లీ ఐదు రకాల రికార్డులు రాయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం రికార్డులు ఇవ్వకపోవడం వల్ల ఒక్కొక్కరు రూ.వెయ్యి నుండి రూ.1200 వరకు ఖర్చు పెట్టుకుని రికార్డులు కొనుగోలు చేసి రాయడం వల్ల అంగన్వాడీలకు పని భారం పెరిగిందన్నారు. ఫోన్లు సక్రమంగా పని చేయడం లేదని, కొన్ని ప్రాంతాల్లో నెట్‌సిగ్నల్స్ లేకపోవడంతో యాప్‌లతో కుస్తీ పట్లాల్సి వస్తుందని తెలిపారు. కొత్తగా ఏడు నెలల నుండి ఆరేళ్లలోపు పిల్లల ఫొటోలు తీసి ఫుడ్ ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ఇలా రకరకాల పనుల వల్ల ప్రీ స్కూల్ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. 42 రోజుల సమ్మె కాలంలో అంగీకరించిన విధంగా అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్పు చేయాలని, రికార్డు వర్క్ తగ్గించాలని, పిల్లల ఫొటోలు తీయాలనే నిబంధన తొలగించాలని, ప్రీస్కూల్‌ను బలోపేతం చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల అద్దెలు చాలా చోట్ల గత మే నెల నుండి పెండింగులో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని, సెంటర్లో కరెంట్ బిల్లులు రెండేళ్లుగా చెల్లించడం లేదని, బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఆకివీడు, పెనుమంట్ర ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీలతో బిఎల్‌ఒ డ్యూటీలు చేయిస్తున్నారని, వెంటనే బిఎల్‌ఒ డ్యూటీల నుండి అంగన్వాడీలను మినహాయించాలని కోరారు. పెండింగులో ఉన్న కూరగాయలు, గ్యాస్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. వంట గ్యాస్ బుకింగ్ సమస్యలను ఆయా ఏజెన్సీలతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఐసిడిఎస్ పీడీ సుజాతరాణి మాట్లాడుతూ తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యాన తహశీల్దార్లకు వినతి

ప్రజాశక్తి - తణుకు

ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఎం ఇరగవరం మండల కార్యదర్శి కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇరగవరం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో బిల్డింగ్ కార్మికులు, ప్రజలు ఉచిత ఇసుక కోసం ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కామన మునిస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తానని, బిల్డింగ్ రంగాన్ని కాపాడుతానని వాగ్దానం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత బిల్డింగ్ కార్మికుల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల మంది బిల్డింగ్ కార్మికులు ఉన్నారని, వీరందరూ సరైన పనిలేక పస్తులతో కాలం గడుపుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజులు అయిన సందర్భంగా మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటని, రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. అవి ఏమీ పట్టించుకోకుండా ప్రభుత్వం తిరుపతి లడ్డు గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని, బిల్డింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, బిల్డింగు మెటీరియల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సభ్యులు ఇల్లందరపర్తి సత్యనారాయణ, ధనాల అప్పారావు, తమరపు మునలయ్య, పాల సత్యనారాయణ, పెచ్చెట్టి నాగేశ్వరరావు, పిల్లి ఏడుకొండలు, పేచ్చేటి సుబ్బారావు, పిల్లి కోటేశ్వరరావు, పి.సత్యనారాయణ, దంపనబోయిన కనికేశ్వరరావు, బొంతు నాగబాబు పాల్గొన్నారు.

పోడూరు : తహశీల్దార్‌కు వినతిని అందజేస్తున్న కార్మికులు

పోడూరు : గత ప్రభుత్వ పాలనలో విడుదల చేసిన మెమోను రద్దు చేసి వెల్ఫేర్ బోర్డు ద్వారా క్లయిమ్ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం భవననిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఎంఆర్‌ఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్‌కు వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జిఒ నెంబర్ 1214 ద్వారా వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాన్ని నిలిపివేసిందన్నారు. ఆ జిఒను రద్దుచేసి పెండింగ్‌లోని క్లయిమ్‌లు వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రీచ్‌లు వెంటనే తెరిపించి భవన నిర్మాణ కార్మికులకు పని కల్పించాలని కోరారు. ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి ఉచిత ఇసుక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మూడే మోజెస్, బొంతు శ్రీను, బొంతు శంకరం, భవన నిర్మాణ మేస్త్రి పెంకి రామాదాసు పాల్గొన్నారు.

తణుకు : తహశీల్దార్‌కు వినతిని అందజేస్తున్న నాయకులు

శ్మశాన వాటికను ఎరుకలకు అప్పగించాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం రూరల్

మాధవరం గ్రామంలో ఎస్‌టిల స్మశాన వాటికను వారికే అప్పగించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు డిమాండ్ చేశారు. ఎరుకల స్మశాన వాటిక సమస్యపై సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ బిఎస్.నారాయణ రెడ్డి, తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు మాట్లాడుతూ ఏళ్ల తరబడి తమ పూర్వీకుల నుంచి మాధవరం గ్రామంలో జీవిస్తున్న ఎరుకలకు సర్వే నెం.380లో గల ఎకరం 59 సెంట్లు భూమిలో స్మశాన వాటిక ఉందని తెలిపారు. కానీ ఉమ్మడి స్మశాన వాటిక కావడంతో కొన్ని ఆక్రమణల వల్ల ఆ స్మశాన వాటికను ఉపయోగించుకోవడానికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ, మండల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కనీసం స్పందించకపోవడం అన్యాయమన్నారు. తక్షణం ఆ స్మశాన వాటికకు సర్వే చేసి ఎరుకులకు చెందిన భూమిని వారికే అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఎపి ఎస్‌టి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సింగం సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా నేటికీ మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి తిరోగమనంలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన పాలకులు, అధికారులు కూడా కనీసం వారి అభివృద్ధికి కృషి చేయకపోవడం దారుణమని తెలిపారు. ఎరుకుల స్మశాన వాటికలో ఆక్రమణల వల్ల దహనం చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణం ఆ స్మశాన వాటికను వారికే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు, నాయకులు విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పురిటిగడ్డ జయమ్మ, గ్రామస్తులు చిన్నమర్తి శ్రీను, నెరుగొందల వయ్యేరు, సిహెచ్.వెంకన్న, చినమర్తి లక్ష్మి, సిహెచ్.సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

పలుచోట్ల వర్షం

జలమయమైన రోడ్లు

ప్రజాశక్తి - ఆకివీడు

హమ్మయ్య వాన కురిసింది అంటూ ఆనందపడ్డారు ఇక్కడ ప్రజానీకం. సోమవారం మధ్యాహ్నం మండలంలో గంటసేపు ఏకధాటిగా వాన కురిసింది. దాంతో ఇక్కడ పల్లపుప్రాంతాలలో నీరు నిలిచిపోయింది. సుమారు గత వారం రోజులుగా భరించలేని ఎండలతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి ఈ వాన కొంత ఉపశమనం కలిగించిందని చెప్పొచ్చు. ఈ వాన రాకతో సాధారణ ప్రజలు ఎంతగానో ఆనందపడుతున్నారు. వస్తుంది వస్తుంది అని చెబుతున్న వాతావరణ శాఖ మాటలే తప్ప వాన ఇక్కడ కనిపించడం లేదంటూ జనాలు నిన్నటి వరకు అల్లాడిపోయారు. సోమవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా చీకటి వాతావరణం ఏర్పడింది. అంతలోనే వాన మొదలై ఒక్కసారిగా భారీ వర్షంగా మారింది. వానతోనే స్వల్పంగా గాలి వచ్చినా చెప్పుకునే అంత గాలి రాలేదు. అయితే ఈ ఒక్కసారిగా వచ్చిన వాతావరణ మార్పుతో చేప, రొయ్య రైతులు కొంతమేర ఇబ్బంది పడ్డారు. మంగళవారం సాధారణ ఎండ కాస్తే ఇబ్బంది పడవలసిన అవసరం పెద్దగా ఉండదని అంటున్నారు. ఇక వ్యవసాయ రైతు పరిస్థితి సార్వా పంట లేనట్టే.

మొగల్తూరు : గుంతలో నిలిచిన వర్షపు నీరు

మొగల్తూరు : గత కొంతకాలంగా అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో, ఉక్కబోతతో ప్రజలు విలవిల్లాడారు. మండలంలోని గ్రామాలలో సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో ఎండవేడిమి నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. గ్రామాల్లో పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో కురిసిన వర్షపు నీరు రహదారిపై నిలిచిపోయింది. దీంతో వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారిపై నిలిచిన వర్షపు నీరుతో అంటువ్యాధుల ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రహదారులపై నిలిచిన వర్షపు నీరుని బయటికి వెళ్లేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గుర్రపుటీగల దాడిలో కొబ్బరి దింపు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ఆచంట

అయోధ్య లంక పంచాయతీ పరిధి మర్రిమూల గ్రామంలో విషపు గుర్రపు టీగల దాడిలో కొబ్బరి దింపు కార్మికుడు మృతిచెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆచంట ఎస్ఐ కె.వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. అయోధ్య లంక పంచాయతీ పరిధి మర్రిమూల గ్రామానికి చెందిన కొప్పాడి సోమరాజు కొబ్బరి తోటలోకి కొబ్బరి దింపు తీయడానికి విజయనగరం జిల్లా గంట్యాడ మండలం రామవరం గ్రామానికి చెందిన బాడితమాని రెల్లి బాబు(49)తో పాటు మరో ముగ్గురు కొబ్బరి దింపు పనుల నిమిత్తం గత 20 రోజుల క్రితం వలస వచ్చారు. ఈ నేపథ్యంలో ఈనెల 5వ తేదీ శనివారం ఉదయం 8:45 నిమిషాలకు కొప్పాడి సోమరాజు కొబ్బరి తోటలో దింపు తీస్తుండగా బాడితమాని రెల్లి బాబుపై గుర్రపు టీగలు ఒక్కసారిగా ముఖంపై, ఇతర శరీర భాగాలపై దాడి చేశాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న మరో కార్మికుడుతో పాటు స్థానికులు హుటాహుటీన కోనసీమ జిల్లా పి.గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం అందించడానికి అక్కడ నుంచి అమలాపురం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో ఆదివారం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మృతి చెందినట్లు ధృవీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. మరో కార్మికుడు కండిబోయిన ఎర్రయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

రైతులకు సూచించిన ఎంఎల్‌ఎ నాయకర్

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ సూచించారు. మండలంలోని కాళీపట్నం పడమరలో సోమవారం పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి కవురు సావిత్రి ఆదినారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం, పశుపోషణ కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తుందని ఆయన అన్నారు. ఈ శిబిరంలో పశు గణాభివృద్ధి సంస్థ ఇఒ డాక్టర్ జి.జేసురత్నం, పశువైద్యులు వై.సుధాకర్, సురేంద్ర కుమార్, జి.నీలిమా మహేష్‌లు సుమారు 60 పశువులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కొల్లాటి గోపీకృష, కవురు శ్రీను, జోగి పండు, జక్కంశెట్టి ఏడుకొండలు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉన్నారు.

పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ నాయకర్

ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - తణుకు

సీతారాం ఏచూరి మరణం దేశంలో ఉన్న వామపక్షాలకి, లౌకికశక్తులకి, కోట్లాది మంది ప్రజలకి దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అన్నారు. సోమవారం స్థానిక మెడికల్ అసోసియేషన్ హాల్లో కమ్యూనిస్టు ఉద్యమ రథసారథి, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంతెన సీతారాం మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థిదశ నుంచే, 72 ఏళ్ల వయస్సులో ఎన్నికల్లో ఆర్థికంగా పనిచేశారన్నారు. ఆయనది 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానమన్నారు. కార్మిక హక్కుల కోసం సీతారాం విశేష కృషి చేశారన్నారు. 22 సంవత్సరాలు వయస్సులోనే ఏచూరి ప్రజల కోసం పనిచేయడం ప్రారంభించారన్నారు. పార్లమెంట్ సభ్యులుగా పేదల కోసం అటవీ హక్కుల చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం రూపొందించడంలో కీలకంగా పనిచేశారని కొనియాడారు. పార్లమెంటేరియన్ 2017లో ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందన్నారు. లౌకిక ప్రతిపక్ష పార్టీల మధ్య విస్తృత ఐక్యత కోసం తన సమయాన్ని, శక్తిని ప్రధానంగా వెచ్చించారన్నారు. అంతిమంగా అది ఇండియా బ్లాక్ రూపుదిద్దుకుందన్నారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలో, తర్వాత వచ్చిన యుపిఎ ప్రభుత్వ కాలంలో ఈ సంకీర్ణాలకు మద్దతిచ్చిన సిపిఎం కీలకమైన అనుసంధాన కర్తల్లో ఒకరిగా ఏచూరి ఉన్నారన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏచూరి మరణం దేశంలోనూ, ప్రపంచం వ్యాప్తంగా ఉన్నత స్థాయిలో స్పందన వచ్చిందన్నారు. బాల్యం నుంచి ఆయన ఒక విజ్ఞాన శిఖరమని, తుదిశ్వాస వరకు ఆయన ఆలోచనలు, అధ్యాయనం పేదల ప్రజల కోసమేనని అన్నారు. జెఎన్‌టియు, ఎస్ఎఫ్ఐ నాయకులుగా మూడుసార్లు గెలిచారన్నారు. అప్పటి నుంచే రాజకీయ అంశాలపై చర్చలు జరిపేవారన్నారు. దారిదీపం పత్రికా సంపాదకులు డివివిఎస్ వర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, జనసేన పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకురాలు సంకు మనోరమ, పిసిసి పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి డి.రామకృష్ణ, తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్, టిడిపి నాయకులు తాతపూడి మారుతీరావు, కామన మునిస్వామి పాల్గొన్నారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న మంతెన సీతారాం

ఎంపిడిఒగా లోహిత్ జయసాగర్

ప్రజాశక్తి - తణుకు రూరల్

మండల ఎంపిడిఒగా ఆర్.లోహిత్ జయసాగర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఆయన తణుకు ఎంపిడిఒగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన కిరణ్ కొయ్యలగూడెంకు బదిలీ అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల ఎంపిడిఒగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. తణుకు ఇఒపిఆర్‌డి పివిఎస్.రామ్‌ప్రసాద్, ఎఒ వి.కృష్ణచంద్ర, సీనియర్ అసిస్టెంట్ ఎం.విజయలక్ష్మి ఆయనను అభినందించారు.

జాతీయ రహదారిపై గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - యలమంచిలి

గుంతలు పూడ్చిస్తున్న వర్తకులు

మండలంలోని కలగంపూడి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను సోమవారం కాజ శ్రీరామ్ దమ్ బిర్యానీ సెంటర్ యజమాని శ్రీరామ్(రాము) పూడ్చించారు. చించినాడ గ్రామానికి చెందిన కూరగాయల వర్తకులైన సుంకర బ్రదర్స్ ఆధ్వర్యంలో తమ సొంత వ్యయంతో సిమెంట్, మెటల్, ఇసుక, కాంక్రీటును సమకూర్చి భారీ గుంతలను పూడ్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతలు ఏర్పడి చాలా కాలమైనప్పటికీ హైవే అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ గుంతలలో పడి చాలామంది గాయాల పాలవుతున్న సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయన్నారు. దీంతో తాము స్వచ్ఛందంగా స్పందించి గుంతలను పూడ్చించడం జరిగిందని తెలిపారు.

శ్మశాన విస్తీర్ణం పెంచాలి

సిపిఎం శాఖా మహాసభ తీర్మానం

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక ప్రధాన శ్మశానానికి ఆనుకుని ఉన్న చిన్న కమ్యూనిటీ బహిర్భూమిని తొలగించి శ్మశాన విస్తీర్ణాన్ని పెంచాలని సిపిఎం 13వ వార్డు అయిదవ శాఖా మహాసభ స్థానిక ప్రభుత్వాన్ని కోరింది. శాఖా మహాసభ పార్టీ నాయకురాలు దొడ్డి పద్మ అధ్యక్షతన షేక్ వలీ నివాసం వద్ద సోమవారం మధ్యాహ్నం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ఇటీవల మరణించిన సిపిఎం కేంద్ర కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. అనంతరం తీర్మానాలు ప్రవేశపెట్టారు. శ్మశానంలో మృతదేహాలను ఖననం చేయడానికి స్థలం దొరకడం లేదని, ఎక్కడ తవ్వినా మృతదేహ కళేబరాలు బయటకు వస్తున్నాయన్నారు. ఆ కారణంగా ఎవరూ వినియోగించుకుంటా ఖాళీగా ఉన్న మరుగుదొడ్డిని తొలగించి శ్మశాన విస్తీర్ణం పెంచవలసి ఉందన్నారు. పలు తీర్మానాలను శాఖా మహాసభ ఆమోదించింది. అనంతరం శాఖా మహాసభకు జరిగిన నూతన ఎన్నికల్లో వెంకీ అప్పారావు మరోసారి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో సభ్యులుగా దొడ్డి పద్మ, మువ్వ శీను, షేక్ అమ్మాజీలు ఎన్నికయ్యారు.

శాఖా కార్యదర్శిగా సోమేశ్వరరావు

ప్రజాశక్తి - పాలకొల్లు

సిపిఎం పాలకొల్లు పట్టణ 1వ శాఖా కార్యదర్శిగా చల్లా సోమేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం దిగుపాటి రాజగోపాల్ అధ్యక్షతన శాఖా మహాసభ పట్టణ కార్యాలయంలో నిర్వహించారు. తొలత పార్టీ జెండా ఆవిష్కరణ సీనియర్ సభ్యులు యర్రా కృష్ణారావు చేశారు. ఈ సందర్భంగా మహాసభ అమర వీరులకు సంతాపాన్ని తెలిపింది. పిపి రోడ్డులో రైల్వే అండర్ పాస్ నిర్మించాలని, డ్రెయినేజీ నిర్మాణాలు, వీధి లైట్లు నిర్మాణం సక్రమంగా ఉందాలని, సంతలో చిరువ్యాపారుల నుంచి కాంట్రాక్టర్ దోపిడీ అరికట్టాలని, వీధి కుక్కల స్వైర విహారంను మున్సిపాలిటీ అరికట్టాలని తీర్మానించారు. యాకల రాము, పి.సాంబశివరావు, పురుషోత్తం పాల్గొన్నారు. మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు పరిశీలకులుగా హాజరయ్యారు.

వందరోజుల్లో ఎన్నో అభివృద్ధి పనులు

ఎంఎల్ఎ నాయకర్

నరసాపురం : రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. సోమవారం మండలంలోని మల్లవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన బహిరంగ సభకు సర్పంచ్ సంధు ఉమాశ్రీ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందని, అభివృద్ధి పక్కన పెట్టి, సొంత అభివృద్ధి చేసుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, అనుసరాన్ని బట్టి పథకాలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పలు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, రోడ్ల అభివృద్ధి కోసం రూ.3 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌ను ఘనంగా సత్కరించారు. గ్రామంలో అభివృద్ధికి ఉచితంగా స్థలాలు ఇచ్చిన దాతల కుటుంబ సభ్యులను, పంచాయతీ సర్పంచిగా, కోపరేటివ్ అధ్యక్షులుగా, ఎంపిటిసిగా గతంలో పనిచేసిన వారందరినీ సత్కరించి, మెమెంటోలు అందజేశారు. గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కరించవలసిందిగా తెలుగుదేశం పార్టీ నాయకులు సంధు నరసింహారావు ఎంఎల్ఎను కోరగా సానుకూలంగా స్పందించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు.

ఆచంట :ఎన్నికైన నూతన కార్యవర్గం

పాస్టర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

ఆచంట : ఆచంట క్రీస్తు ప్రార్థనా మందిరంలో రెవరెండ్ గాదిరాజు తిమోతి రాజు, బి.డేవిడ్ రాజు అధ్యక్షతన మండల పాస్టర్ల సంక్షేమ సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆచంట మండల పాస్టర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో తిమోతి రాజు 1999 నుంచి ఇప్పటి వరకు సుమారు 25 సంవత్సరాల పాటు అసోసియేషన్ అధ్యక్షులుగా ఉంటూ నడిపించారన్నారు. వీరితోపాటు ప్రధాన కార్యదర్శిగా రెవరెండ్ బి.డేవిడ్ రాజు కలిసి పాస్టర్ల సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషిచేశారు. గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ పోలుమూరి శేఖర్ బాబు, అధ్యక్షులుగా ఇంజేటి డేవిడ్, ఉపాధ్యక్షులుగా కె.సుదర్శనం, ప్రధాన కార్యదర్శిగా పాలపర్తి యేసురత్నం, జాయింట్ కార్యదర్శిగా నక్క సన్నిబాబు, ట్రెజరర్‌గా నక్క తిమోతి, ఎగ్జిక్యూటివ్‌గా కె.డేవిడ్, డైరెక్టర్‌గా కె.విజయరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉండి : సమాజంలో చెడును తొలగించేందుకు పాస్టర్లు, సేవకులు ఐక్యమత్యంతో నిలిచి సమాజానికి ఆదర్శం కావాలని యునైటెడ్ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మేడిద జాన్సన్ అన్నారు. సోమవారం ఉండి మండలం పెదపుల్లేరు క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో మండల యుపిఎఫ్ అధ్యక్షులు సోడదాసి పీటర్, కార్యదర్శి ములపర్తి యోనాతాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేడిద జాన్సన్ మాట్లాడుతూ సభ్యులందరూ దేవుని ప్రేమతో తోటి సేవకులకు అండగా నిలవాలని సూచించారు. అనంతరం సేవకులకు ఆర్థిక సహకారం, నూతన వస్త్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాస్టర్ ఈలి డేవిడ్ మార్క్, పాస్టర్లు సోడదాసి వరదానం, శామ్యూల్, సన్నేటి చంద్రబాబు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి : 40 మంది అరెస్ట్

తణుకు రూరల్ : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్న ఘటన తణుకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిపర్రులో చోటు చేసుకుంది. తణుకు రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పైడిపర్రులో ఉన్న స్మార్ట్ హోటల్‌లో పేకాట స్థావరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తణుకు పట్టణ, రూరల్ సిఐలు కె.కొండయ్య, బి.కృష్ణకుమార్, తణుకు పట్టణ ఎస్ఐ కె.శ్రీనివాస్, తణుకు రూరల్ ఎస్ఐ జిఎస్‌ఐ మూర్తి ఆధ్వర్యంలో దాడి చేసి 40 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి పేకముక్కలు, రూ.1,17,020లు నగదు, 40 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తణుకు రూరల్ ఎస్ఐ జిఎస్‌ఐ.మూర్తి తెలిపారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

సిమెంట్ పోల్స్ వేయిస్తున్న అధికారులు

వంతెనపై సిమెంట్ పోల్స్

రైలింగ్ నిర్మించాలని వాహనదారులు వేడుకోలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈనెల 5వ తేదీ శనివారం తెల్లవారుజామున ప్రక్కిలంక-నర్సాపురం రహదారిలో నెగ్గిపూడి శ్మశానం వద్ద ఉన్న రైలింగ్ లేని వంతెనపై త్రుటిలో లారీ ప్రమాదం తప్పిన సంగతి విదితమే. ఇక్కడ వంతెనకు రైలింగ్ లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. సోమవారం ఇక్కడ రైలింగ్‌కు బదులుగా ఆ స్థానంలో సిమెంట్ పోల్స్ నిర్మాణం చేపట్టారు. ఇలాంటి తాత్కాలిక నిర్మాణం కాకుండా ఇనుప గడ్డర్లతో రైలింగ్ నిర్మించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

నకిలీ ఉద్యోగ పత్రాలతో జర భద్రం

మార్టేరు ఫారం ఎడిఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈమధ్య కాలంలో ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థలైన ఐసిఎఆర్ ఆంగ్లో లోగోలను వాడుకుని, నకిలీ ఉద్యోగ నియామక పత్రాలను సృష్టించి, ఇచ్చేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని మార్టేరు ఆచార్య ఎన్.జి.రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎడిఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ లోగోలతో సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తున్నట్లు నకిలీ నియామక పత్రాలు ఇచ్చి, డబ్బులు దండుకుంటున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అందరూ చైతన్యవంతంగా ఉండి, ఇటువంటి వారిని నమ్మి మోస పోకూడదని మనవి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి డబ్బులు తీసుకోబడవని, డబ్బులు అడిగిన వెంటనే అలాంటి వారిపై పోలీసు వారి దగ్గర కేసు నమోదు చేయించాలని ఆయన సూచించారు.

నేటి నుంచి పాలకొల్లులో టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈనెల 8, 9 తేదీల్లో పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రాష్ట్రస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. బుధవారం టోర్నమెంట్ జరిగే ప్రదేశం వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అండర్ 8, 10, 12, 14 సంవత్సరాల బాలుర, బాలికల సింగిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాస్మో పాలకొల్లు టౌన్ హాల్ సంయుక్త ఆధ్వర్యంలో రుద్రరాజు పద్మరాజు మెమోరియల్ టోర్నమెంట్ పేరిట వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పద్మరాజు టెన్నిస్ క్రీడాకారులుగా, టోర్నమెంట్ నిర్వాహకుడిగా విశిష్ట కృషి చేసేవారని, ఆయన జ్ఞాపకార్థం ఆయన పేరున టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల నిర్వాహకు సంఘ కార్యదర్శి వి.వి.సోమరాజు, కోశాధికారి పి.రమేష్ బాబు, ఉపాధ్యక్షులు ఆర్.సత్యనారాయణ రాజు, సహాయ కార్యదర్శి సూరిబాబు, నిర్వాహకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు కృషి చేస్తున్నారు.

సరసమైన ధరలకు కూరగాయలు

జెసి రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం : టమాటాలు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ సివిల్ సప్లైస్, మార్కెటింగ్, హోల్‌సేల్ కూరగాయల వర్తకులతో సమావేశమై మాట్లాడారు. రోజురోజుకూ కూరగాయలు, ఉల్లిపాయల ధరలు అధికంగా పెరిగిపోవడం వినియోగదారులకు భారంగా మారిందని అన్నారు. బంగాళదుంపలు, ఉల్లిపాయలు బల్క్‌గా కొనుగోలు చేసి నియోజకవర్గాల వారీగా మార్కెటింగ్ శాఖ ద్వారా అమ్మకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే టమాటాలను లాభాపేక్షం లేకుండా హోల్‌సేల్ ధరకే అమ్మకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హోల్ సేల్ వర్తకులు వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని స్థిరమైన ధరకు అమ్మేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సునీల్ కుమార్, డిఎస్ఓ ఎన్.సరోజ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

చిర్రావూరి తెలుగు తోట గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక తెలుగు అధ్యాపకులుగా పనిచేసిన చిర్రావూరి సూర్యనారాయణ రచించిన 'తెలుగు తోట' ఖండకావ్యం గ్రంథాన్ని సోమవారం ఆవిష్కరించారు. స్థానిక మాదివాడ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో దీని సహస్రావధాని, పద్య కవితా సదస్సు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కడిమెళ్ల వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో చిర్రావూరి చిన్నవాటి గురువు, పద్య కవితా సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కొట్టే కోటారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జోళ్ళుల కృష్ణ బాబు పాల్గొని పిర్రావూరి రచన వ్యాసాంగం మరియుతర ముందుకు పోవాలని ఆకాంక్షించారు. పద్య కవితా సదస్సు రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ పసుపులేటి రామచంద్రరావు నూతన కావ్యాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు పండితులు అంతర్గతి శేఖర్ అధ్యక్షతన ప్రారంభంలో కార్యక్రమంలో పాల్గొన్నారు తెలుగు కవులు, పండితులు కొట్టే కోటారావు దంపతులకు గురుపూజ నిర్వహించి ఘనంగా సత్కరించారు.

మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 24 మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నరసాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ ఎస్.రాంబాబు తెలిపారు. నరసాపురం పట్టణంలో 5, నరసాపురం మండలంలో 9, మొగల్తూరు మండలంలో 5, యలమంచిలి మండలంలో 5 చొప్పున మద్యం దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి సంబంధించి ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

నేటి నుంచి సర్పంచులకు శిక్షణ

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు, వారితో పాటు ఒక్కో గ్రామ పంచాయతీ నుంచి ఇద్దరు వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణ ఇస్తున్నట్లు స్థానిక మండల ప్రజాపరిషత్ ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బివిఎస్.శర్మ సోమవారం తెలిపారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్, వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 అమలు మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 8, 9 తేదీల్లో బ్రాహ్మణ చెరువులోని మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఈ శిక్షణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది హాజరవుతారని ఆయన అన్నారు.

గణపవరం : మండలంలో గ్రామ సర్పంచులకు, ఉపసర్పంచులకు ఈనెల 8, 9 తేదీలలో గ్రామ పరిపాలనపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ జరుగుతుందని గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబీశ్రీలక్ష్మి సోమవారం తెలిపారు. రెండురోజులు పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో సాధారణ పరిపాలనపై శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ పంచాయతీ నుంచి సర్పంచి, ఉపసర్పంచులతో పాటు ఒక మహిళా ప్రజాప్రతినిధి హాజరుకావాలన్నారు. హాజరైన వారందరికీ భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మొగల్తూరు : పంచాయతీల అభివృద్ధిపై పాలకవర్గ సభ్యులకు మంగళవారం నుంచి రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి అన్నారు. ఒక్కొక్క పంచాయతీ నుంచి మహిళ, పురుష వార్డు సభ్యులు, ఉప సర్పంచులు దీనికి విధిగా హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశం మొగల్తూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందన్నారు. 2024-25 రాష్ట్ర గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక ప్రణాళిక, తదితర వాటిపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని అన్నారు.

సిపిఎం నేత వెన్నపు ప్రసాద్ మృతి

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట వేమవరం హరిజనపేటకు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, శాఖా సభ్యులు వెన్నపు ప్రసాద్(73) అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు పెనుగొండ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ప్రసాద్ సిపిఎం శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్త, ఆచంట సొసైటీ డైరెక్టర్, పంచాయతీ బోర్డు సభ్యులుగా ఎన్నో పదవులు నిర్వహించారు. ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. కాలేజీలో పోరాటంలో మందుండి పనిచేయడంతో పాటు హరిజనపేటలో అందరి మన్ననలు పొందారు. కూలీల పోరాటంలో ముందుండి పనిచేయడంతో పాటు హరిజనపేటలో తిరిగి కూలీలను చైతన్య పరచడంలో ముందుండేవారన్నారు. ఈయన ఆకాల మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. ఆయన పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. శాఖా కార్యదర్శి గుత్తుల రంగారావు, సభ్యులు కొండేటి సత్యనారాయణ, సత్తిపండు, గెద్దాడ త్రిమూర్తులు, జిల్లెల్ల కృష్ణమూర్తి, మైలె వెంకట్రావు, బళ్లారి సత్యనారాయణ, సిర్రా విఘ్నేశ్వరుడు, రాపాక సత్యనారాయణ, పి.మోహన్‌రావు, చదలవాడ చంటిబాబు, బండి రంగారావు, ప్రసాద్ పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆచంట నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు సిర్రా నరసింహమూర్తి, ఎస్‌విఎన్.శర్మ, కుసుమ జయరాజు, తలుపూరి బుజ్జిబాబు, కుంపట్ల కోటేశ్వరరావు, బందెల సూర్యనారాయణ రాజు, బొర్రా ధర్మారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

వేల్పూరు గ్రామంలో ఉన్న శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి జక్క చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం తణుకు తహశీల్దార్ డివిఎస్ఎస్ అశోక్‌వర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామంలో హిందువులు, క్రైస్తవులు మత సంబంధం లేకుండా చనిపోయిన వారికి ఒకే చోట అంత్యక్రియలు జరుపుకునే వాతావరణం ఉండాలని, వాడకానికి వీలు లేని ప్రదేశం నుండి లాకుల వద్ద ఉన్న శ్మశాన వాటిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందన్నారు. శ్మశాన వాటికలోకి వెళ్లడానికి సరైన రోడ్డు లేకపోవడంతో శ్మశాన వాటికలోకి వెళ్లడానికి చాలా ఇబ్బందిపడాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా నీటి సౌకర్యం, విద్యుత్ లైట్లు లేవని వాపోయారు. శ్మశానవాటికలో ఎక్కడ చూసినా పిచ్చిమొక్కలతో అపరిశుభ్ర దర్శనమిస్తుందన్నారు. అధికారులు ఇప్పటికైనా ఇక్కడ ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ఈ శ్మశాన వాటికకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖా కార్యదర్శి వాసా వెంకటేశ్వరరావు, యండమూరి నాగేంద్ర, కుడకా వీరభద్రరావు, వాసా పోసయ్య పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తున్నాం..

ఎంఎల్ఎ నాయకర్

ప్రజాశక్తి - నరసాపురం

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి మైలాబత్తుల సోని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ పాల్గొని మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులందరూ నరసాపురం మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు. ఎంపిటిసి హరిక్రిష్ణ లక్ష్మీనారాయణ, సర్పంచి దాసరి లక్ష్మణరావు తాగునీటి సరఫరా సక్రమంగా లేదని, అంగన్వాడీ భవనాలకు నిధులు కేటాయించాలని కోరారు. సమస్యలు విన్న ఎంఎల్ఎ రూ.3.55 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రహదార్లు, డ్రెయినేజీలు నిర్మిస్తున్నామన్నారు. ప్రాజెక్టుల్లో చేపట్టిన పనులు పూర్తయితే శివారు ప్రాంతాలకు శుద్ధమైన నీరు అందిస్తామన్నారు. తీర ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి, పిల్లలకు తాగునీరు అందిస్తామన్నారు.

23 వరకూ 144 సెక్షన్

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాల్లో సోమవారం నుంచి ఈనెల 23వ తేదీ వరకు 144 సెక్షన్ విధించామని తహశీల్దార్ జి.సుందర్ సింగ్, కాళ్ల ఎస్ఐ ఎస్.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ పర్యవేక్షణలో కాళ్ల, ఏలూరుపాడు, పెదఅమిరం, సీసలి, దొడ్డనపూడి గ్రామాల్లో ప్రధానంగా ఈనెల 23వ తేదీ వరకు 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. ఆ ప్రాంతంలో గుంపులుగా ఎవరు తిరిగినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఐదుగురికి మించి గుమిగూడటం, కలిసి తిరగడంపై నిషేధాజ్ఞలు ఉంటాయన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదన్నారు.

ఆకలి తీర్చేందుకే 'అన్న క్యాంటీన్'

నరసాపురం : నిరుపేదలు, కార్మికుల ఆకలి తీర్చేందుకు అనాడు నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు అన్నారు. సోమవారం స్థానిక అన్నక్యాంటీన్‌లో నరసాపురం నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు వాగంటి నరేంద్ర జన్మదినం సందర్భంగా నరేంద్ర ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్‌లో అందరికీ ఉచిత అల్పాహారం, భోజన ఏర్పాటు కార్యక్రమం నరసాపురం మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై నిరుపేదల ఆకలి తీర్చేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

FDP I.A No. 320/2024 in O.S. No. 245/2015

Plaintiff/Petitioner:
Dasetti Appala narasamma
and
Respondent/Defendant:
1. Muchi Srinivasa rao (died)
2. Muchi Lakshmi W/o Late Srinivasa rao
3. Muchi Teja S/o Late Srinivasa rao
4. Muchi Srija Rani D/o Late Muchi Srinivasa rao

పై నెంబరు పిటీషన్ అనగా FDP I.A No. 320/2024 in O.S. No. 245/2015 లో అనేక పర్యాయములు మీకు నోటీసులు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను పంపించినను, వాటిని మీరు ఉద్దేశ్య పూర్వకంగా అందుకోకుండా యుండుటచేత. అందువలన శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా నోటీసు అమలుచెయ్యమని ఆర్డరు చేసియున్నారు. అందువలన మీరు ది. 22-10-2024 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టులో స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరైన కోర్టు వారి ఎదుట మీ అభ్యంతరములు తెలియ పర్చుకోవలెను. అట్లు హాజరు కానిచో ఎక్స్‌పార్టీగా సదరు పిటీషన్‌ను తీర్మానించబడును అనినూ ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

భీమవరం
వాయిదా తేదీ: 22-10-2024

P. Raja Rao
Advocate
Bhimavaram
Cell: 94401 30111

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం టౌన్ బ్రాంచ్ కెనరా బ్యాంకు, తాడేపల్లిగూడెం ప్రస్తుత మేనేజర్ శ్యామల జనార్ధనరెడ్డి గారి కుమారుడు జనార్ధనరెడ్డి అను నేను ప్రమాణం చేసి తెలియజేయునది.

నేను ప్రస్తుతం తాడేపల్లిగూడెం కెనరా బ్యాంకులో మేనేజర్‌గా పనిచేయుచున్నాను. గతంలో సిండికేట్ బ్యాంకు కెనరా బ్యాంకులో విలీనం చేసిన ప్రకారం సదరు సిండికేట్ బ్యాంకు నందు శ్రీనివాసరావు మరియు ఆయన భార్య గంట సరళ హౌసింగ్ లోను (Housing Loan) తీసుకుని ఉన్నారు. సదరు రుణం నిమిత్తం సదరు వారి ఆస్తులకు Housing Loan ఇచ్చినప్పుడు సదరు గంట శ్రీనివాసరావు మరియు ఆయన భార్య తాలూకు దస్తావేజులు నెంబర్లు 4552/2002, 708/2008, 477/2008, 1413/1969 ల Deposit of Title Deed, S.R.O తాడేపల్లిగూడెంలో రిజిస్టర్ చేయబడినవి. సదరు రుణం తీర్చినందున సదరు గంట మేనేజర్, గంట సరళ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసిన Deposit of Title Deed, S.R.O తాడేపల్లిగూడెంలో Deposit of Title Deed, ని రద్దు చేయడానికి సదరు ఒరిజినల్ Original Documents ఇవ్వవలసి ఉండగా, బ్యాంకు శాఖలో గల Original Documents Folder మొత్తం మిస్సింగ్ కాబడి ఉన్నవి. సదరు విషయం ప్రకారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చి మిస్సింగ్ F.I.R ని రిజిస్టరు చేయించి, 7-10-2024 సం॥ తేదీన తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపుగా కెనరా బ్యాంకు వారికి సహకరించవలసినదిగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడం అయినది.

శ్యామల జనార్ధనరెడ్డి
మేనేజర్ కెనరా బ్యాంక్
తాడేపల్లిగూడెం
07-10-2024

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT WARANGAL
A.S. No. 168 of 2022
(Old A.S. No. 123 of 2019)

Between:
Nagamalla Sree Devi ...Appellant
And
V.Chandra Mohan ...Respondent
To
RESPONDENT: V.Chandra Mohan, S/o: Parasuramulu, Age: 62 years, Occu: Retd.Employee, R/o: H.No.4-77, Main Road, Near SBI, Undi Mandal, West Godavari District, Andhra Pradesh.

Please take notice that the appellant has filed the above appeal aggrieved against the decree and judgment passed in O.S. No.482 of 2010, the appellant has preferred the above appeal. The above case is posted **21.10.2024** for your appearance. Therefore you are hereby directed to appear before the Hon'ble court on **21.10.2024** at 10:30 am failing which the matter will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT//

CH.SWAMYNATHAN
ADVOCATE
H.NO.12-1-70.S.V.N.ROAD,
WARANGAL

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No. 56/2022 in O.S. No. 105/2022

State Bank of India main Branch, Rep/Branch Manager ...*Plaintiff*
and
Yerra Gowthami ...*Defendant*

యుండు మాలమూని మీకు తెలియ చేయునది ఏమనగా పై నెంబరు గ్రంథములో మీకు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను సదరు ప్రతివాది మరియు ఏకైక అయిన Smt. Yerra Gowthami, W/o Srinivasa Rao, C/o Sri lakshmi Bakery and Fast Foods, Near new Flyover Kadakatla, Tadepalligudem మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా సమన్లు పంపించినను తీసుకొనుటకు నిరాకరించడంచేత శ్రీ కోర్టు వారు **Substitute Service** ద్వారా నోటీసు అమలు చేయుటకు ఆర్డరు చేసియున్నారు. సదరు పై గ్రంథములో ది. 23-10-2024 తేదీన వాయిదా యున్నది. ఆ రోజున మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని ది. 23-10-2024 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పై ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Tadepalligudem
Dt: 07-10-2024

P. Sudhakara Rao
State Bank of India
Panal Advocate
Tadepalligudem
Cell: 94401 44620

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 134/2009, O.S. 82/2002

Between:
1) జక్కిగ్ర వెంకయమ్మ (died)
2) శీలం వరలక్ష్మి @ చంటి, W/o. వెంకట భాస్కరరావు, సాయి కాలనీ, పెరవలి, పెరవలి మండలం ...DHrs
(2nd DHr is add as LR of deceased జక్కిగ్ర వెంకయమ్మ in EA 89/2023, dated: 10-11-2023)
Vs
మల్లిపూడి అనసూయ @ ఏలూరి అనసూయ, W/o. వీర రాఘవరావు, హిందూ, వ్యవసాయం, సుమారు 55 సం॥లు, Health Visits, Near Junior College, కొయ్యలగూడెం ...JDr

వేలం తేదీ: 01-11-2024

ఈ నెంబరు E.P. యిస్తీపారు దాఖలా షెడ్యూలు ఆస్తిని శ్రీ కోర్టు వారు ఎదుట ది. 01-11-2024వ తేదీన ఉదయం 10.30 ని॥ లగాయతు వేలం జరుగును. వేలం నందు పాట పాడదలచుకునేవారు వేలంపు రుసుము DHr తరపు ప్లీడరు గారి ఆఫీసు నందు కాని, మరియు కోర్టు నజరత్ నందు తెలుసుకోగలరు.

షెడ్యూలు

ఏలూరు జిల్లా, Previous పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం SRO, కొయ్యలగూడెం మండలం, రాజవరం గ్రామంలో ఆర్.ఎస్. నెం. 1/1లో యం. 7-84 ట్లులో ఉత్తరం వైపు యం. 3-00 ట్లులో పడమర వైపు యం. 1-00ల భూమికి హద్దులు.

తూర్పు: యీ నెంబరులో మల్లిపూడి @ ఏలూరి అనసూయ తాలూకు మిగిలిన భూమి. **దక్షిణం:** మల్లిపూడి సోమయ్యమ్మ గారి భూమి. **పడమర:** వంకదారి మంగరాజు భూమి. **ఉత్తరం:** పి.పెంటయ్య భూమి.

ఈ హద్దుల మధ్య గల యం. 1-00 సెంట్లు భూమి, అందలి గల నానావిధ ఫలవృక్షములతో సహా మరియు *eawement* హక్కులతో సహా.

DHr విలువ: రూ. 1,00,000/-
Amin విలువ: రూ. 5,60,000/-
సబ్‌రిజిస్ట్రార్, జంగారెడ్డిగూడెం విలువ: రూ.8,00,000/-
JDr విలువ: Nil

ది. 8-9-2004వ తేదీన JDr మల్లిపూడి సనయన కుమార్ పేర Settlement deed వ్రాయించి యిచ్చినది. సదరు Settlement deed ను Annual సివిల్‌కోర్టు మరియు JDr Kovvur Principal Senior Civil Judge వారి కోర్టులో IP 52/2004 దిన Creditor IP దాఖలు చేయగా, సదరు Settlement deed annual కాబడినది. అందుచే సదరు Settlement deed ను రద్దు చేయడమైనది. Hence Encumbrance Nil, as per E.C.

Kovvur
Dt. 31-8-2024

SANYASI RAO.K
Advocate, Kovvur
Cell: 98488 71229